క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి



బ్యాగులు పంపిణీ చేస్తున్న సీఐ దేవేందర్

చౌటుప్పల్ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సీఐ ఎస్.దేవేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో గల మోడల్‌స్కూల్‌లో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ బ్యాగుల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాసుల వెంకటేశం, ప్రిన్సిపల్ దీప, ప్రతినిధులు ప్రకాష్, మొగుదాల రమేష్, ప్రశాంత్, రాంరెడి ఉన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు నిలిపివేయాలి



జెడ్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

భువనగిరిటౌన్ : పట్టణంలోని జెడ్పీ, ఎంపీడీఓ కార్యాలయం మధ్యలో నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని భువనగిరి ఎంపీపీ, ఎంపీటీసీలు గురువారం జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి తన ఛాంబర్‌లో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన ఎట్టి పరిస్థితుల్లో ప్రహరీ నిర్మాణాన్ని ఆపేది లేదని తేల్చిచెప్పారు. దీంతో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు బొక్క కొండలరెడ్డి, వెంకటేష్, మల్లేష్‌యాదవ్ జెడ్పీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గుంటోజు మధనాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మృతుడి భార్య కవితకు రూ.7లక్షల ఆర్థికసాయాన్ని గురువారం ఎంపీపీ దర్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అండెం రజిత, ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, గ్రామ రైతు కోఆర్డినేటర్ అండెం రజితారెడ్డి, యాదగిరి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మల్లయ్య ఉన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన పేకడపల్లి స్వాతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు గురువారం ఆమె కుటుంబానికి రూ.42వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తుప్పతి బీరప్ప, పాక సింహాద్రి, నరేష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీకి సన్మానం

గుండాల : పాఠశాల స్థాయిలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడంలో సీఆర్‌పీ (క్లస్టర్ రిసోర్స్‌పర్సన్) సేవలు మరువలేనివని ఎంపీపీ అమరావతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లా ఉత్తమ సీఆర్‌పీగా మండల కేంద్రానికి చెందిన దేవరబోయిన లింగయ్య అవార్డును పొందారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయనను ఎంపీపీ శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపికైన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.సురేష్‌బాబును సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుశీల, కొమ్మాయిపల్లి సర్పంచ్ విజితారెడ్డి, ఎంపీటీసీ నరేష్, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

ఆలేరురూరల్ : తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడకా, ఓర్వలేక ప్రగల్భాలు మాట్లాడుతున్నారని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ బాలస్వామి, రాములు, సంపత్, మురళి, వెంకటేష్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల పోషణ పిల్లల బాధ్యత



ర్యాలీలో పాల్గొన్న వయోవృద్ధులు

భువనగిరి : తల్లిదండ్రులను పోషించడం పిల్లల కనీస బాధ్యత అని వయోవృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టి బాలయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలో వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత నేటి సమాజంలో తల్లిదండ్రులను, వృద్ధులను వారి కొడుకులు, కోడళ్ల వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల పట్ల అగౌరవంగా ఉన్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశం, కోశాధికారి నర్సింగ్‌రావు, దశరథ, అహ్మద్ అలీ, చంద్రం, చంద్రారెడ్డి, ప్రసాద్ ఉన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల విగ్రహాలకు, స్థూపాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షినెట్‌వర్క్



యాదగిరిగుట్టలో అమరువీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ సుధ, కౌన్సిల్ సభ్యులు, నాయకులు



మోత్కూరు : శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చౌటుప్పల్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు



వలిగొండ : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



రాజాపేట : చల్లూరులో అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ తహసీల్దార్, నాయకులు



తుర్కపల్లి : అమరవీరుల స్థూప చిత్రపటానికి నివాళులు..



రామన్నపేట : అమరవీరుల స్మారకస్థూప చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు



గుండాల : నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



భూదాన్‌పోచంపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు



బొమ్మలరామారం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి, అధికారులు



భువనగిరి : నివాళులర్పిస్తున్న ఎంపీపీ నిర్మల, అధికారులు, ప్రజాప్రతినిధులు



బీబీనగర్ : కొండమడుగులో అమరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ



మోత్కూరు : శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సామేల్

వర్షానికి కూలిన ఇల్లు



గంధమల్లలో కూలిన ఇల్లు

తుర్కపల్లి : మండలంలోని గురువారం కురిసిన ఈదురుగాలుల వర్షానికి గంధమల్ల గ్రామానికి చెందిన శాగ (మిలటరి) లక్ష్మి ఇల్లు కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలతో పాటు సామాను మట్టిలో కూరుకుపోయాయి. దీంతో సుమారు రూ.30వేల వరకు సామాన్లు ధ్వసమయ్యాయని బాధితురాలు లక్ష్మి వాపోయింది.

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామంలో బుధవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ కూలిపోయింది.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బ్యాంకు చైర్మన్ వెంకటసుబ్రహ్మణ్యం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కందుకూరి మల్లేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి గురువారం పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకటసుబ్రహ్మణ్యం రూ.లక్ష బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, వైస్‌చైర్మన్ సూరెపల్లి రమేశ్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, ఎల్లస్వామి, కవిత, అర్చన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పేదలకు అందని సంక్షేమ పథకాలు



ఆలేరురూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, చిత్రంలో బీర్ల అయిలయ్య, జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : తెలంగాణలో కేసీఆర్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందడంలేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన యోధుల కుటుంబాలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ ప్రజాధనం వృథా చేస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగా దశాబ్దికి రావణ వధ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ రాపోలు జయప్రకాష్, నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి, జెడ్పీటీసీ కుడుదుల నగేష్, ఎజాజ్, వెంకటేశ్వర్లు, వివిధ మండల అధ్యక్షులు నర్సింహులు, అజయ్, లోకేష్, విక్రమ్, జహంగీర్, ఉప్పలయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను దగా చేస్తుందని వారు ఆరోపించారు. అనంతరం కేసీఆర్ ఫ్లెక్సీ దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కేంద్రానికి దీటుగా అభివృద్ధి


● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట : చెన్నకేశవ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రామన్నపేట పట్టణాన్ని నియోజకవర్గ కేంద్రానికి దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయం పునఃనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50కోట్లు మంజూరు చేసిన సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల్లో ఆలయ నిర్మాణ పనులు ఒక రూపు వచ్చేవిధంగా చూస్తానని తెలిపారు. రామన్నపేటలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.2కోట్లతో సీసీరోడ్లు నిర్మించడంతో పాటు రూ.1.50కోట్లతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రూ.8.80కోట్లతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన భవనాల నిర్మాణానికి రూ.20కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క మాధవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, కార్యదర్శి జాడ సంతోష్, ఆలయ చైర్మన్ లవనం ఉపేందర్, మధుబాబు, ఉపసర్పంచ్ కిషన్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు



మౌనం పాటిస్తున్న కౌన్సిలర్లు, అధికారులు

భువనగిరిటౌన్ : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రజా సమస్యలను మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకుండా వదిలారని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ ఆరోపించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు సమస్యలపై ధ్వజమెత్తారు. 22రోజుల నుంచి పట్టణంలో సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం అమరుల త్యాగలను గుర్తిస్తూ ప్రతిపాదించిన అంశాలను ఆమోదిస్తూ తీర్మాణం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ బి.నాగిరెడ్డి, వైస్‌చైర్మన్ కృష్ణయ్య, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 6, 12వ వార్డుల్లో నిర్మిస్తున్న సీసీరోడ్లు, అంతర్గత డ్రెయినేజీ పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, కుమార్ తదితరులు ఉన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం హైదరాబాద్ వాసవీ క్లబ్ వారు 200వందల నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని మళ్లించిన వారిపై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట : తమ ప్లాట్లలోకి డ్రెయినేజీ, వర్షపు నీటిని మళ్లించిన వారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్‌లోని లాలాపేట్‌కు చెందిన వి.ఉపేందర్, ఎం.బ్రహ్మజీ గురువారం కలెక్టర్, ఇరిగేషన్ డీఈ, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధి యాదగిరిపల్లిలోని 29, 30 సర్వే నంబర్లలోని వెంచర్‌లో ప్లాట్లు విక్రయించామని, ఇటీవల నూతనంగా చేసిన ఓ వెంచర్‌లో నీరు వెళ్లే కాల్వను పూడ్చి, తమ ప్లాట్లలోకి నీటిని మళ్లించారని, దీంతో తాము ఇళ్లు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వను, వెంచర్‌ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు.

ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధి



భువనగిరి : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్



రాజాపేటలో బీజేపీ పథకాలను వివరిస్తున్న కాసం వెంకటేశ్వర్లు



మోటకొండూర్ : ఇంటింటికి బీజేపీలో పాల్గొన్న సుదగాని హరిశంకర్‌గౌడ్

భువనగిరి : దేశంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలో బీజేపీ అనుబంధ మోర్చాల సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి నరేంద్రమోదీ సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, వివిధ మోర్చాల అధ్యక్షులు సుర్వి లావణ్య, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నరేష్‌నాయక్, మహమూద్, జగన్మోహన్‌రెడ్డి, కపిల్, దశరథ, అశోక్ పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ

పట్టణంలోని పోచమ్మవాడలో గురువారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కౌన్సిలర్లు విజయకుమార్, రాకేష్, బలరాం, కపిల్ పాల్గొన్నారు. అలాగే హౌజింగ్ బోర్డు కాలనీలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్, వైజయంతి, కార్తీక్, శివారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం

రాజాపేట : బీజేపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బీజేపీ అభివృద్ధి సంక్షేమ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు తెలిపేందుకు గడపగడపకు బీజేపీ అనే కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీటీసీ రాజు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, సిద్దేశ్వర్, నర్సింహులు, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలో బీజేపీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవల నరేందర్, పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, సత్యనారాయణ, అశోక్, భాస్కర్‌రెడ్డి, ఉమారాణి, కర్ణ, రేఖ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనతోనే దేశానికి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ తెలిపారు. జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం మున్సిపాలిటీ, మండలంలో పోలింగ్ బూత్‌ల వారీగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో దూడల భిక్షం, ఊడుగు వెంకటేశం, అయిలయ్య, గోవర్ధన్‌రెడ్డి, యాదయ్య, ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్కట్‌పల్లి, పహిల్వాన్ పురం గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, బందారపు లింగస్వామి, సత్తయ్య, మత్స్యగిరి, శ్రీరాములు, రాజేష్, సంతోష్, పాల్గొన్నారు.

మోదీ పాలనలో గణనీయమైన ప్రగతి

రామన్నపేట : దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో గణనీయమైన ప్రగతిని సాధించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య తెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం పట్టణంలోని బీసీకాలనీలో మోదీ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వనం అంజయ్య, శానగొండ మల్లికార్జున్, బట్టి రమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, భాస్కర్, అజయ్, రాము పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మహాజన్ అభియాన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శి మరాటి అంజయ్య, నాయకులు చిన్నారావు, వినోద్, వెంకన్న, కృష్ణ పాల్గొన్నారు.

తుర్కపల్లి : బీజేపీ పాలనలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 9సంవత్సరాల నరేంద్రమోదీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి రాజుగౌడ్, జిల్లా నాయకులు ఆకుల రమేశ్, పెండెం నర్సింహులు, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలి

మోటకొండూర్ : వచ్చే రాష్ట్ర ఎన్నికల్లో ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ పార్టీని ఆదరించి అవకాశాన్ని ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేష్, అనంతుల పాండురంగారెడ్డి, చిర్ర రవీందర్, ఝిల్లంల శ్రీధర్‌రెడ్డి, నాగరాజు, అశోక్, వెంకటయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

● నేడు హోంమంత్రి రాక

భువనగిరిటౌన్ : పట్టణంలోని పెద్దచెరువు కట్టా వద్ద గల నూతన ఈద్గా నిర్మాణ పనుల శంకుస్థాపనకు రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ రానున్నట్లు సమాచారం. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసిఉల్లాఖాన్ పాల్గొనున్నారు.

● నేడు ప్రజావేదిక సదస్సు

భువనగిరిటౌన్ : ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలని డిమాండ్ చేస్తూ నేడు (శుక్రవారం) జిల్లా పశువైద్య ఆసుపత్రి సమావేశ మందిరంలో ఉదయం 10గంటలకు ప్రజావేదిక సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

● పాల సంఘం చైర్మన్, డైరెక్టర్ల ఎన్నిక

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ, సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్ల పదవులకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా సూరం అరుణ, డైరెక్టర్లుగా సోముల స్వప్న, బి.లావణ్య, జిట్ట లక్ష్మమ్మ, డి.సువర్ణ, కె.ఉమ, పైళ్ల అంజమ్మ, బాలనర్సమ్మ, కేమిడి సంధ్య ఎన్నికయ్యారు.

● సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : మున్సిపాలిటీలోని 6వవార్డు తంగడపల్లి గ్రామంలోని పద్మవంశీ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆ వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు గోశిక రాజేందర్, భరత్‌కుమార్, స్వామి, వెంకటేశం, రమేష్, జగన్, రక్షిత్‌రెడ్డి ఉన్నారు.

● దరఖాస్తు చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలో జూన్ 16వరకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు ఈనెల 26తేదీలోపు రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

● చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

సంస్థాన్ నారాయణపురం : చేనేత కార్మికుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో చేనేత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

● విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

రాజాపేట : విద్యుదాఘాతానికి గురై రెండు గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన గురువారం మండలంలోని రేణికుంటలో చోటు చేసుకుంది. బాధితుడు బండి సిద్దులు తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెలను మేతకోసం పొలాల్లోకి తీసుకెళ్లగా పొలంలో గల విద్యుత్ స్తంభానికి కట్టి ఉన్న ఎర్తువైరుకు రెండు గొర్రెలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపాడు. రూ.16వేల నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

● యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి



ప్రసాద్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన రామిడి శ్రావణ్‌ప్రసాద్‌రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఆయనకు భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం నియామక పత్రం అందజేశారు.

● సీసీ కెమెరాల ఏర్పాటు

ఆలేరురూరల్ : సీసీ కెమెరాలు నేర నియంత్రణలో ముఖ్యపాత్ర వహిస్తాయని ఎస్‌ఐ వెంకటశ్రీను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన టెక్నాలజీతో పది సీసీ కెమెరాలను అందించగా గురువారం పట్టణంలోని చౌరస్తాలో అమర్చినట్లు ఆయన తెలిపారు. దాతలు కెమెరాల ఏర్పాటుకు సహకరించాలన్నారు.